# శ్రీ వినాయక వ్రత కల్పము



ఋషిపీఠం సమర్పణ



# శ్రీ వినాయక వ్రతకల్పము

ఋషిపీఠం ప్రచురణ

ప్రాతఃకాలంలో లేచి పూజ నిర్విఘ్నంగా జరిగేలా చూడమని భగవంతుని మనసులో ప్రార్థించుకోవాలి. స్నానం చేసి, కొత్తవి లేదా తడిపి ఆరవేసిన శుద్ధవస్త్రాలు ధరించాలి. పూజ జరిగే స్థలాన్ని శుభ్రం చేసుకోవాలి. చిత్రాసనం లేదా దర్భాసనం (పురుషులు) పై కూర్చోవాలి. తిలక/భస్మధారణ చెయ్యాలి.

సంధ్యావందనాది నిత్యకర్మలు (ఉపనయనమైనవారు) చేసుకుని, పూజ ప్రారంభించుకోవాలి.

(ఈ క్రింది శ్లోకం అనుకుంటూ నీరు తలపై జల్లుకోవాలి)

**అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాం గతోఽపివా।**
**యః స్మరేత్ పుండరీకాక్షం స బాహ్యాభ్యంతర శ్శుచిః॥**
**పుండరీకాక్ష ! పుండరీకాక్ష ! పుండరీకాక్షాయ నమః।**

**ఆచమనము:** క్రింది మూడు నామాలు ఒక్కొక్కటిగా చెప్పి, కుడిచేతిలోకి ఉద్ధరిణెతో నీరు తీసుకుని నోటితో చప్పుడు కాకుండా పుచ్చుకోవాలి. నీటి ప్రమాణం మరీ ఎక్కువ/తక్కువగా కాక ఒక మినపగింజ మునిగేపాటిగా ఉండాలి.



**ఓం కేశవాయ స్వాహా, ఓం నారాయణాయ స్వాహా, ఓం మాధవాయ స్వాహా**

(స్త్రీలు **శ్రీకేశవాయ నమః, శ్రీనారాయణాయ నమః, శ్రీమాధవాయ నమః...** అని ఉచ్చరించాలి)

గోవిందాయ నమః, విష్ణవే నమః, మధుసూదనాయ నమః,
త్రివిక్రమాయ నమః, వామనాయ నమః, శ్రీధరాయ నమః,
హృషీకేశాయ నమః, పద్మనాభాయ నమః, దామోదరాయ నమః,
సంకర్షణాయ నమః, వాసుదేవాయ నమః, ప్రద్యుమ్నాయ నమః,
అనిరుద్ధాయ నమః, పురుషోత్తమాయ నమః, అధోక్షజాయ నమః,
నారసింహాయ నమః, అచ్యుతాయ నమః, జనార్దనాయ నమః,
ఉపేంద్రాయ నమః, హరయే నమః, శ్రీకృష్ణపరబ్రహ్మణే నమో నమః

**ఉత్తిష్ఠంతు భూత పిశాచాః యే తే భూమిభారకాః**
**యే తేషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే।**

– అని చదివి అక్షతలు ఎడమవైపుగా విడిచిపెట్టాలి.

**ప్రాణాయామము:** కుడివైపు ముక్కుని మూసుకుని ఎడమ ముక్కుతో శ్వాసను తీసుకుని, దానిని కూడా మూసుకుని, ముక్కు కుడివైపునుండి గాలి వదలాలి. గాలి పీల్చుకున్నప్పుడు ఆరంభించి వదిలే వరకు పూజ చెయ్యబోయే దేవుని మనసులో స్మరించాలి. పిమ్మట నమస్కరిస్తూ ఈ క్రింది శ్లోకాలు చదవాలి:

**గణపతి ప్రార్థన:**

**శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం**
**ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే**

**సుముఖశ్చైకదంతశ్చ కపిలో గజకర్ణకః।**
**లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః**
**ధూమ్రకేతుః గణాధ్యక్షో ఫాలచంద్రో గజాననః।**
**వక్రతుండ శ్శూర్పకర్ణో హేరంబః స్కందపూర్వజః**

**షోడశైతాని నామాని యః పఠేత్ శృణుయాదపి ।**
**విద్యారంభే వివాహే చ ప్రవేశే నిర్గమే తథా।**
**సంగ్రామే సర్వ కార్యేషు విఘ్నస్తస్య న జాయతే।**
**॥ శ్రీమహాగణాధిపతయే నమః ॥**

శ్రీ గురుభ్యో నమః, శ్రీ సరస్వత్యై నమః, వాస్తుదేవతాభ్యో నమః
శ్రీ ఉమామహేశ్వరాభ్యాం నమః, శ్రీ లక్ష్మీనారాయణాభ్యాం నమః,
శ్రీ వాణీహిరణ్యగర్భాభ్యాం నమః, శ్రీ శచీపురందరాభ్యాం నమః,
శ్రీ అరుంధతీవసిష్ఠాభ్యాం నమః, శ్రీసీతారామాభ్యాం నమః
సర్వేభ్యో మహాజనేభ్యో నమః

**సర్వమంగళమాంగళ్యే శివే సర్వార్థసాధికే,**
**శరణ్యే త్ర్యంబకే గౌరి నారాయణి నమోస్తుతే.**
**సర్వదా సర్వకార్యేషు నాస్తి తేషాం అమంగళం,**
**యేషాం హృదిస్థో భగవాన్ మంగళాయతనం హరిః.**

**తదేవలగ్నం సుదినం తదైవ తారాబలం చంద్రబలం తదైవ,**
**విద్యాబలం దైవబలం తదైవ లక్ష్మీపతే! తే అంఘ్రియుగ్మం స్మరామి.**

**మ**మ ఉపాత్త దురితక్షయద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనముహూర్తే శ్రీమహావిష్ణోరాజ్ఞయా ఇవ ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణః ద్వితీయపరార్థే శ్వేతవరాహ కల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే అస్మిన్ వర్తమాన వ్యవహారిక చాంద్రమానేన స్వస్తిశ్రీ..............సంవత్సరే దక్షిణాయనే వర్షఋుతౌ భాద్రపదమాసే శుక్లపక్షే చతుర్థ్యాం ..........వాసరే శుభనక్షత్ర శుభయోగ శుభకరణ ఏవం గుణ విశేషణ విశిష్టాయామస్యాం, శుభతిథౌ, అస్మాకం సహకుటుంబానాం క్షేమస్థైర్య విజయాభయాయురారోగ్య ఐశ్వరాభివృద్ధ్యర్థం ధర్మార్థ కామమోక్ష చతుర్విధ పురుషార్థ సిద్ధ్యర్థం సత్సంతాన సౌభాగ్య శుభఫలా వాప్త్యర్థం వర్షే వర్షే ప్రయుక్తాం వినాయకదేవతా ముద్దిశ్య వినాయకదేవతా ప్రీత్యర్థం భవిష్యోత్తర పురాణ కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే, తదంగత్వేన కలశపూజాం కరిష్యే. కలశపూజ తరువాత.

శ్లో॥ భవసంచిత పాపౌఘ విధ్వంసన విచక్షణమ్
విఘ్నాంధకార భాస్వంతం విఘ్నరాజ మహంభజే.



శ్లో॥ ఏకదంతం శూర్పకర్ణం గజవక్త్రం చతుర్భుజం
పాశాంకుశధరం దేవం ధ్యాయేత్సిద్ధి వినాయకమ్.

శ్లో॥ ఉత్తమం గణనాథస్య వ్రతం సంపత్కరం శుభం
భక్తాభీష్టప్రదం తస్మాత్ ధ్యాయేత్తం విఘ్ననాయకం.

**షోడశోపచార పూజ**

ధ్యాయేద్గజాననం దేవం తప్తకాంచనసన్నిభం,
చతుర్భుజం, మహాకాయం సర్వాభరణ భూషితం ॥
సాంగాయ సపరివారాయపత్నీపుత్ర సకల పరివార సమేత
శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః ధ్యాయామి.

శ్లో॥ అత్రాగచ్ఛ జగద్వంద్య సురరాజార్చితేశ్వర
అనాథనాథ సర్వజ్ఞ గౌరీగర్భ సముద్భవ ॥
సాంగాయ సపరివారాయపత్నీపుత్ర సకల పరివార సమేత
శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః.

శ్లో ॥ మౌక్తికైః పుష్యరాగైశ్చ నానారత్నైర్విరాజితం।
రత్నసింహాసనం చారు ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం ॥
శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః ఆసనం సమర్పయామి.

శ్లో॥ గౌరీ పుత్ర నమస్తేస్తు శంకర ప్రియనందన।
గృహాణార్ఘ్యం మయాదత్తం గంధ పుష్పాక్షతైర్యుతం॥
సాంగాయ సపరివారాయపత్నీపుత్ర సకల పరివార సమేత
శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః అర్ఘ్యం సమర్పయామి.

శ్లో॥ గజవక్త్ర నమస్తేస్తు సర్వాభీష్ట ప్రదాయక
భక్త్యా పాద్యం మయాదత్తం గృహాణ ద్విరదానన॥
సాంగాయ సపరివారాయపత్నీపుత్ర సకల పరివార సమేత
శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః పాద్యం సమర్పయామి.

శ్లో॥ అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ వరపూజిత
గృహాణాచమనం దేవ, తుభ్యం దత్తం మయాప్రభో ॥
సాంగాయ సపరివారాయపత్నీపుత్ర సకల పరివార సమేత
శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః ఆచమనీయం సమర్పయామి.

శ్లో॥ దధిక్షీర సమాయుక్తం మధ్వాజ్యేన సమన్వితం
మధుపర్కం గృహాణేదం గజవ్రక్త! నమోస్తుతే ॥
సాంగాయ సపరివారాయపత్నీపుత్ర సకల పరివార సమేత
శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః మధుపర్కం సమర్పయామి.

శ్లో॥ స్నానం పంచామృతైర్దేవ గృహాణ గణనాయక
అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ గణపూజిత ॥
సాంగాయ సపరివారాయపత్నీపుత్ర సకల పరివార సమేత
శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః పంచామృత స్నానం సమర్పయామి.

శ్లో॥ గంగాది సర్వతీర్థేభ్యః ఆహృతైరమలైర్జలైః
స్నానం కురుష్వ భగవానుమాపుత్ర నమోస్తుతే ॥
సాంగాయ సపరివారాయపత్నీపుత్ర సకల పరివార సమేత
శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః శుద్ధోదక స్నానం సమర్పయామి.

శ్లో॥ రక్తవస్త్రద్వయం చారు దేవయోగ్యం చ మంగళం
శుభప్రదం గృహాణత్వం లంబోదర హరాత్మజ ॥
సాంగాయ సపరివారాయపత్నీపుత్ర సకల పరివార సమేత
శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః వస్త్రయుగ్మం సమర్పయామి.

శ్లో ॥ రాజతం బ్రహ్మసూత్రం చ కాంచనం చోత్తరీయకం
గృహాణ సర్వధర్మజ్ఞ భక్తానామిష్టదాయక! ॥
సాంగాయ సపరివారాయపత్నీపుత్ర సకల పరివార సమేత
శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః ఉపవీతం సమర్పయామి.



శ్లో॥ చందనాగరు కర్పూర కస్తూరీ కుంకుమాన్వితం
విలేపనం సురశ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం॥
సాంగాయ సపరివారాయపత్నీపుత్ర సకల పరివార సమేత
శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః గంధాన్ సమర్పయామి.

శ్లో॥ అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాంస్తండులాన్ శుభాన్,
గృహాణ పరమానంద ఈశపుత్ర నమోస్తుతే ॥
సాంగాయ సపరివారాయపత్నీపుత్ర సకల పరివార సమేత
శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః అక్షతాన్ సమర్పయామి.

శ్లో॥ సుగంధాని చ సుపుష్పాణి జాజీకుంద ముఖాని చ
ఏకవింశతి పత్రాణి సంగృహాణ నమోస్తుతే ॥
సాంగాయ సపరివారాయపత్నీపుత్ర సకల పరివార సమేత
శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః పుష్పాణి పూజయామి.

## అంగపూజ

| | |
|---|---|
| శ్రీ గణేశాయ నమః | పాదౌ పూజయామి |
| శ్రీ ఏకదంతాయ నమః | గుల్ఫౌ పూజయామి |
| శ్రీ శూర్పకర్ణాయ నమః | జానునీ పూజయామి |
| శ్రీ విఘ్నరాజాయ నమః | జంఘే పూజయామి |
| శ్రీ ఆఖువాహనాయ నమః | ఊరుం పూజయామి |
| శ్రీ హేరంబాయ నమః | కటిం పూజయామి |
| శ్రీ లంబోదరాయ నమః | ఉదరం పూజయామి |
| శ్రీ గణనాథాయ నమః | నాభిం పూజయామి |
| శ్రీ గణేశాయ నమః | హృదయం పూజయామి |
| శ్రీ స్థూలకంఠాయ నమః | కంఠం పూజయామి |
| శ్రీ గజవక్త్రాయ నమః | వక్త్రం పూజయామి |
| శ్రీ విఘ్నహంత్రే నమః | నేత్రే పూజయామి |
| శ్రీ శూర్పకర్ణాయ నమః | కర్ణౌ పూజయామి |
| శ్రీ ఫాలచంద్రాయ నమః | లలాటం పూజయామి |
| శ్రీ సర్వేశ్వరాయ నమః | శిరః పూజయామి |
| శ్రీ విఘ్నరాజాయ నమః | సర్వాణ్యంగాని పూజయామి |



## ఏకవింశతి పత్ర పూజ

| | |
|---|---|
| సుముఖాయ నమః | మాచీ పత్రం పూజయామి |
| గణాధిపాయ నమః | బృహతీ పత్రం పూజయామి |
| ఉమాపుత్రాయ నమః | బిల్వ పత్రం పూజయామి |
| గజాననాయ నమః | దూర్వాయుగ్మం పూజయామి |
| హరసూనవే నమః | దత్తూర పత్రం పూజయామి |
| లంబోదరాయ నమః | బదరీ పత్రం పూజయామి |
| గుహాగ్రజాయ నమః | అపామార్గ పత్రం పూజయామి |
| గజకర్ణాయ నమః | తులసీ పత్రం పూజయామి |

| | |
|---|---|
| ఏకదంతాయ నమః | చూత పత్రం పూజయామి |
| వికటాయ నమః | కరవీర పత్రం పూజయామి |
| భిన్నదంతాయ నమః | విష్ణుక్రాంత పత్రం పూజయామి |
| వటవే నమః | దాడిమీ పత్రం పూజయామి |
| సర్వేశ్వరాయ నమః | దేవదారు పత్రం పూజయామి |
| ఫాలచంద్రాయ నమః | మరువక పత్రం పూజయామి |
| హేరంబాయ నమః | సింధువార పత్రం పూజయామి |
| శూర్పకర్ణాయ నమః | జాజీ పత్రం పూజయామి |
| సురాగ్రజాయ నమః | గండకీ పత్రం పూజయామి |
| ఇభవక్త్రాయ నమః | శమీ పత్రం పూజయామి |
| వినాయకాయ నమః | అశ్వత్థ పత్రం పూజయామి |
| సురసేవితాయ నమః | అర్జున పత్రం పూజయామి |
| కపిలాయ నమః | అర్క పత్రం పూజయామి |
| శ్రీ గణేశ్వరాయ నమః | ఏకవింశతి పత్రాణి పూజయామి |



## శ్రీ వినాయక అష్టోత్తర శతనామ పూజ

**(ప్రతి నామమునకు మొదట 'శ్రీ' అని-చివర 'నమః' అని చదవాలి.)**

| | | |
|---|---|---|
| గజాననాయ | సుఖనిధయే | ప్రథమాయ |
| గణాధ్యక్షాయ | సురాధ్యక్షాయ | ప్రాజ్ఞాయ |
| విఘ్నరాజాయ | సురారిఘ్నాయ | ప్రమోదాయ |
| వినాయకాయ | మహాగణపతయే | మోదకప్రియాయ |
| ద్వైమాతురాయ | మాన్యాయ | విఘ్నకర్త్రే |
| ద్విముఖాయ | మహాకాలాయ | విఘ్నహంత్రే |
| ప్రముఖాయ | మహాబలాయ | విశ్వనేత్రే |
| సుముఖాయ | హేరంబాయ | విరాట్పతయే |
| కృతినే | లంబజఠరాయ | శ్రీపతయే |
| సుప్రదీపాయ | హ్రస్వగ్రీవాయ | వాక్పతయే |

శృంగారిణే
ఆశ్రితవత్సలాయ
శివప్రియాయ
శీఘ్రకారిణే
శాశ్వతాయ
బలాన్వితాయ
బలోద్ధితాయ
భక్తనిధయే
భావగమ్యాయ
భవాత్మజాయ
అగ్రగామినే
మంత్రకృతే
చామీకర ప్రభాయ
సర్వాయ
సర్వోపాస్యాయ
సర్వకర్త్రే
సర్వనేత్రే
సర్వసిద్ధిప్రదాయ
సర్వసిద్ధయే
పంచహస్తాయ
పార్వతీనందనాయ
ప్రభవే
కుమారగురవే
కుంజరాసురభంజనాయ
కాంతిమతే
ధృతిమతే

కామినే
కపిత్థఫలప్రియాయ
బ్రహ్మచారిణే
బ్రహ్మరూపిణే
మహోదరాయ
మదోత్కటాయ
మహావీరాయ
మంత్రిణే
మంగళసుస్వరాయ
ప్రమదాయ
జ్యాయసే
యక్షికిన్నరసేవితాయ
గంగాసుతాయ
గణాధీశాయ
గంభీరనినదాయ
వటవే
జ్యోతిషే
ఆక్రాంతపదచిత్ప్రభవే
అభీష్టవరదాయ
మంగళప్రదాయ
అవ్యక్తరూపాయ
పురాణపురుషాయ
పూష్ణే
పుష్కరోత్షిప్తవారణాయ
అగ్రగణ్యాయ
అగ్రపూజ్యాయ

అప్రాకృతపరాక్రమాయ
సత్యధర్మిణే
సఖ్యాయ
సారాయ
సరసాంబునిధయే
మహేశాయ
విశదాంగాయ
మణికింకిణీమేఖలాయ
సమస్తదేవతా మూర్తయే
సహిష్ణవే
బ్రహ్మవిద్యాది దానభువే
విష్ణవే
విష్ణుప్రియాయ
భక్తజీవితాయ
జితమన్మథాయ
ఐశ్వర్యకారణాయ
సతతోత్థితాయ
విష్వగ్దృశే
విశ్వరక్షావిధానకృతే
కళ్యాణగురవే
ఉన్మత్తవేషాయ
పరజయినే
సమస్త జగదాధారాయ
సర్వైశ్వర్యప్రదాయ
శ్రీ విఘ్నేశ్వరాయ

శ్లో॥ దశాంగం గుగ్గులోపేతం సుగంధం, సుమనోహరం
ఉమాసుత నమస్తుభ్యం గృహాణ వరదోభవ ॥
శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః ధూపమాఘ్రాపయామి

శ్లో॥ సాజ్యం త్రివర్తిసంయుక్తం వహ్నినాద్యోతితం మయా,
గృహాణ మంగళం దీపం ఈశపుత్ర నమోస్తుతే ॥
శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః దీపం దర్శయామి.

శ్లో॥ సుగంధాన్సుకృతాంశ్చైవ మోదకాన్ ఘృతపాచితాన్,
నైవేద్యం గృహ్యతాం దేవ చణముద్గైః ప్రకల్పితాన్.
భక్ష్యం భోజ్యం చ లేహ్యంచ చోష్యం పానీయమేవ చ
ఇదం గృహాణ నైవేద్యం మయాదత్తం వినాయక ॥
శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః నైవేద్యం సమర్పయామి.



శ్లో॥ సచ్చిదానంద విఘ్నేశ పుష్కరాణి ధనాని చ,
భూమ్యాం స్థితాని భగవన్ స్వీకురుష్వ వినాయక ॥
శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః సువర్ణపుష్పం సమర్పయామి.

శ్లో॥ పూగీఫలసమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం
కర్పూర చూర్ణసంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం ॥
శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః తాంబూలం సమర్పయామి

శ్లో ॥ ఘృతవర్తి సహస్రైశ్చ కర్పూర శకలైః స్థితం,
నీరాజనం మయాదత్తం గృహాణ వరదోభవ॥
శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః నీరాజనం సమర్పయామి.

## అథ దూర్వాయుగ్మ పూజాః

| | |
|---|---|
| గణాధిపాయ నమః | దూర్వాయుగ్మం పూజయామి |
| ఉమాపుత్రాయ నమః | దూర్వాయుగ్మం పూజయామి |
| ఆఖువాహనాయ నమః | దూర్వాయుగ్మం పూజయామి |
| వినాయకాయ నమః | దూర్వాయుగ్మం పూజయామి |
| ఈశపుత్రాయ నమః | దూర్వాయుగ్మం పూజయామి |
| సర్వసిద్ధి ప్రదాయకాయ నమః | దూర్వాయుగ్మం పూజయామి |
| ఏకదంతాయ నమః | దూర్వాయుగ్మం పూజయామి |
| ఇభవక్త్రాయ నమః | దూర్వాయుగ్మం పూజయామి |
| మూషిక వాహనాయ నమః | దూర్వాయుగ్మం పూజయామి |
| కుమారగురవే నమః | దూర్వాయుగ్మం పూజయామి |
| ఏకదంతైక వదన తథా | |
| మూషిక వాహనాయ నమః | దూర్వాయుగ్మం పూజయామి |

**మంత్రపుష్పం** కుమారగురవే తుభ్యం అర్పయామి సుమాంజలిం
మంత్రపుష్పం సమర్పయామి.
ప్రదక్షిణం కరిష్యామి సతతం మోదకప్రియ
నమస్తే విఘ్న రాజాయ నమస్తే విఘ్ననాశన
*ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.*

**అర్ఘ్య ప్రదానం:** అర్ఘ్యం గృహాణ హేరంబ సర్వభద్ర ప్రదాయక
గంధ పుష్పాక్షతైర్యుక్తం పాత్రస్థం పాపనాశన-
*అర్ఘ్యం సమర్పయామి. (4సార్లు)*

**ప్రార్థన** నమస్తుభ్యం గణేశాయ నమస్తే విఘ్ననాశన,
ఈప్సితం మే వరం దేహి పరత్రచ పరాంగతిమ్.
వినాయక నమస్తుభ్యం సంతతం మోదక ప్రియ।
నిర్విఘ్నం కురుమే దేవ సర్వ కార్యేషు సర్వదా.

## శ్రీ వినాయక వ్రత కథ

**పూ**ర్వకాలమందు చంద్రవంశమందు పుట్టి ప్రసిద్ధుడైయున్న ధర్మరాజు దైవ యోగము వలన కుటిలులయిన దాయాదుల చేత రాజ్యము నపహరించబడి నలుగురు తమ్ములు, భార్యయైన ద్రౌపది తోడను గూడ, అనేక వృక్షముల చేతను, వ్యాఘ్ర భల్లూకాది అనేక ఘాతక మృగముల చేతను, హంస చక్రవాకాది బహువిధ పక్షుల చేతను, నిండి నిబిడీకృతంబయియున్న వనమునకుంబోయి అక్కడక్కడ నుండెడు బ్రహ్మావాదులను, సూర్యాగ్ని సమాన తేజోవంతులను, వాయు పర్ణ జలాహారులును, అగ్నిహోత్రోపాస కులును, అతిథి పూజకులును, ఊర్ధ్వబాహులు, నిరాలంబులును నగు మునీంద్రుల జూచుచు ధర్మరాజు సంభ్రమముతో గూడు కొన్నవాడై సూతుని యాశ్రమంబునకుం బోయి భార్యతోను దమ్ములతోను గూడ ఋషీశ్వరునకు నమస్కరించి సూతుని జూచి ధర్మరాజు పలుకుచున్నాడు –

సర్వశాస్త్ర విచక్షణుడవును, మహాప్రాజ్ఞుడవును, కరుణానిధియు నగు యో సూతా! మేము భార్యతో దాయాదుల చేత మిక్కిలి బరాభవింపబడియు, మా యొక్క సకల రాజ్యములును పుత్ర సంపత్తులును కూడ జ్ఞాతుల చేత నపహరింపబడినవి. ఇప్పుడు మీ దర్శనము చేత మా సమస్త దుఃఖము పోగొట్టబడినది. మా మీద కృపయుంచి మాకు రాజ్యము సిద్ధింప చేయునట్టి యొక్క వ్రత మానతిమ్మని యడుగగా సూతుడు పలుకుచున్నాడు –



వినుండు పాండవులారా! మనుష్యులకు సర్వసంపత్కరంబును, సకల సౌఖ్యాభి వర్ధనంబును, వ్రతములలో నుత్తమంబును, సకల పాప వినాశకరంబును, పుత్ర పౌత్ర ప్రవర్ధనంబుననగు రహస్యమయిన వ్రతము బూర్వ కాలమందు కుమార స్వామికి శివుని చేత నుపదేశింపబడెను.

అది యెట్లన–

ప్రమథాది గణసేవితంబును, నానారత్న విభూషితంబును, రమణీయం బును నగు కైలాసగిరి శిఖరమునందు మందార వృక్షచ్ఛాయ స్వర్ణ సింహాసనమందు, పార్వతీ సహితుడయి గూర్చున్న లోకసౌఖ్యకరుండయిన సాంబమూర్తిని లోకుల నను[గ్రహించ వలయునను నిచ్ఛ చేత వినమ్రుడై కుమారస్వామి పృచ్ఛ చేసెను.

“మహాదేవుండవు భగవంతుడవునైన యో సాంబశివా! మనుష్యుడే వ్రతము చేత,

నసమానమైన సౌభాగ్యంబును, బుత్రసంపదలును బొంది సుఖము ననుభవించు చున్నాడు? అట్టి యుత్తమ వ్రతమును నాకానతి"మ్మన, శివుండిట్లనియె.

"ఓయీ కుమారుడా! సర్వ సంపత్కరంబును, నుత్తమంబును, దీర్ఘాయుష్య కామ్యార్థ సిద్ధి ప్రదంబునునగు, గణపతి పూజయనెడు నొక వ్రతము గలదు. ఆ వ్రతము భాద్రపద శుక్ల చతుర్థి నాడాచరింపవలసినది. అది యెట్లనినన, ప్రాతః కాలమందు స్నానము జేసి శుద్ధ వస్త్రధరుండయి నిత్యకర్మ దీర్చి, వాని శక్త్యాను సారము బంగారు చేనైనను, వెండి చేనైనను, బంకమట్టి చేతనైనను ధనలోభము చేయక విఘ్నేశ్వర ప్రతిమ నేర్పరచవలసినది.

పరిశుద్ధ ప్రదేశంబున నొక మంటపంబు నేర్పరచి యా మంటపంబున వడ్లుగాని, బియ్యముగాని పోసి యందు అష్టదళ పద్మాకృతి నేర్పరచి యచ్చట గణేశుని ప్రతిష్ఠించి శ్వేతగంధాక్షతలచే వినాయకుని భక్తితో పూజించి, మౌంజీకృష్ణాజినము, దండము, యజ్ఞోపవీతము, కమండలము, వస్త్రము, ధూప దీపంబులు వారి వారి శక్త్యాను సారముగా గణనాథునికి సమర్పించి, నేతితో వండిన కుడుములు మొదల యిన పిండివంటలను, టెంకాయలు, అరటి పండ్లు, నేరేడుపండ్లు, వెలగపండ్లు, చెరకు బిళ్లలు మొదలయిన ఫలములను ప్రత్యేకముగా దినుసుకు యిరువది యొకటి ప్రకారము నైవేద్యము చేసి నృత్య, గీత వాద్యములతోడను పురాణ పఠనాదుల తోడను గూడ గణపతి పూజను సమాప్తి నొందించి యథాశక్తిగా వేద విదులయిన బ్రాహ్మణులకు తాంబూల దక్షిణనిచ్చి బంధువులతో గూడ ఘృతపక్వములయిన భక్ష్యభోజ్యాదులతో భోజనంబు చేయవలసినది.

ఈ ప్రకారముగా నెవ్వడు గణపతి పూజ చేయుచున్నాడో వానికి గణపతి యనుగ్రహము వలన అన్ని కార్యములు సిద్ధించుననుటకు, నెంత మాత్రము సంశయము లేదు.

మరునాడు ప్రాతఃకాలము నందు పునఃపూజ చేసి ఉద్వాసన చెప్పవలయును.

ఓయీ షణ్ముఖా! మూడు లోకముల యందును ప్రసిద్ధమయిన సకల వ్రతములలో నుత్తమమయిన యీ వ్రతము పూర్వకాలమందు దేవ, ముని, గంధర్వ, కిన్నరుల జేత నాచరింపబడినది. గాని సామాన్యమైనది కాదు." అని, ఈ ప్రకారముగా సాంబమూర్తి పుత్రుడయిన కుమారస్వామికి ఈ వ్రతమునుపదేశించెను. గనుక,

ఓ ధర్మరాజా! నీవును ఈ గణనాథ పూజయనెడు వ్రతము నాచరించితివేని నిశ్చయముగా నీకు శత్రుజయము కలుగును. నేను సత్యముగా చెప్పుచున్నాను అని సూతుండు జెప్పెను.

పూర్వకాలమందు ఈ వ్రతమును దమయంతి యాచరించి నలమహారాజును పెండ్లియాడెను. శ్రీకృష్ణస్వామి యాచరించి జాంబవతిని, శ్యమంతక మణిని కూడ పొందెను. అది యెట్టిదనిన సత్రాజిత్తు మహారాజు సూర్యుని వరము చేత శ్యమంతకమణి నార్జించి స్వగృహమగు ద్వారకకుం బోవ సూర్యుని వలె బ్రకాశించుచున్న నా రత్నమును దామోదరుండడుగగా దానిని సత్రాజిత్తివ్వకబోయె. నంత గొన్ని దినములకు సత్రాజిత్తుని తమ్ముడా మణిని ధరించి వేటకుబోవ నో సింహంబు వాని వధించి ఆ మణి నెత్తుకొని పోవుచుండ నా సింహంబును జాంబవంతుడు జంపి మణిని తన గుహకుం దీసుకుని పోయెను. సత్రాజిత్తు తన తమ్ముని జంపి శ్యమంతకమణిని కృష్ణుడపహరించెనని చెప్పుకొనుచుండగా శ్రీకృష్ణుడు తాను వినాయకునిచే శపింపబడిన చవితి చంద్రుని క్షీరఘటమునందు జూచుటచే దనకిట్టి యపవాదు సిద్ధించెనని బలభద్రునితో చెప్ప నతండు చవితిచంద్రునకు వినాయకు డేల శాపంబిడియెనని యడగగా, అన్నా! వినాయకుండు కైలాసంబున నొకనాడు కుబ్జరూపుండయి వెలుగుచుండ నతని జూచి చంద్రుడు నవ్వగా వినాయకుడు చంద్రుని చూచి నిన్ను చవితి దినంబున నెవ్వరేనియు జూతురేని వారి కపవాదము సిద్ధించునని శపింప, చంద్రుడతి దీనుడయి వేడిన వినాయకుడు స్కందునకు శంభుడానతిచ్చిన ప్రకారము భాద్రపద శుద్ధ చతుర్థి దినమందు నన్ను యధావిధి నర్చించి వ్రతంబుఁ సలుపువారికి సంభవించిన యపవాదము తొలగి శత్రుజయమును మోక్షసామ్రాజ్య సిద్ధియు, ధన కనక వస్తు వాహనాద్యనేక వస్త్రాభరణ పుత్ర పౌత్ర గోమహిష్యాభివృద్ధియుఁ గలుగునని వినాయకుడు చంద్రునకు వరమిచ్చెను. నిట్టి వ్రతము చంద్రుడు మొదలగువారు జేసిరిగాన నీ వ్రతమును చేయవలయునని కృష్ణుడు బలభద్రునితో జెప్పెను.

బలభద్రుడు దనపురంబునఁ జాటించి కృష్ణుడు మొదలగువారా వ్రతమును సల్పిరి. పిమ్మట కృష్ణుండు వినాయకుని ప్రసాదంబుచే జాంబవంతుని యొద్దకుం బోవ నతండా శ్యమంతకమనియును, జాంబవతియును తన కూతురిని నిచ్చిన, నా

రత్నమును కృష్ణుండు సత్రాజిత్తునకిచ్చి దన యపవాదము తొలంగించుకొనియెను. సత్రాజిత్తు సత్యభామయను కూతురుతో శ్యమంతక మణిని కృష్ణునకిచ్చి, తన యపరాధము మన్నించుమని వేడెను. శ్రీకృష్ణుడు జాంబవతిని, సత్యభామను పెండ్లాడ్లి యథేచ్ఛగా నుండెను.

వృత్రాసురవధ చేయబోవునపుడింద్రుడును, సీతాదేవిని వెదకునపుడు రాముండును, గంగను భూమికి దెచ్చునపుడు భగీరథుండును, అమృతోత్పా దనము సేయునపుడు దేవాసురులును, కుష్ఠువ్యాధి నివృత్తి కొరకు సాంబుడును, యాశపుత్ర ప్రసాదముచే సిద్ధికాములయిరని సూతుండు జెప్పగా ధర్మరాజు తమ్ములతో గూడ నీ వ్రతమును నాచరించి పరాక్రమము చేత శత్రువులను జయించి రాజ్యమును పొందెను.

మనస్సున తలచిన కార్యములన్నియు వినాయక పూజ వలన సిద్ధించుచున్నవి. కాబట్టి గణేశుడు సిద్ధి వినాయకుండని లోకమందు ప్రసిద్ధి నొందెను. విద్యారంభ కాలంబున పూజించిన విద్యాలాభము నిశ్చయముగా గలుగును. జయము గోరిన వారికి జయంబును, పుత్రులు గోరినవారికి పుత్రులును, పతిని గోరిన కన్యకకు సురూపుడగు పతియును, సౌభాగ్య మును గోరిన ముత్తయిదువులకు సౌభాగ్యంబును గలుగును. విధవ పూజించె నేని మరుజన్మయందు వైధవ్యమును పొందదు.



కాబట్టి ఆబాల వృద్ధాదులు యథావిధిగా భక్తితో వ్రతము నాచరించిరేని గణపతి యనుగ్రహమున సకల కార్యసిద్ధి, పుత్ర పౌత్రాభివృద్ధి, యేనుగు నెక్కునంతటి యైశ్వర్యమును బొంది సుఖమును గాంతురు.

ఇతి స్కాన్ద పురాణే స్కంద మహేశ్వర సంవాదే వినాయక వ్రతకథ సమాప్తః.

వినాయక చవితినాడు చంద్రుని చూసిన దోషం పోవుటకు ఈ క్రింది శ్లోకమును చదువుకొనవలెను–

**సింహః ప్రసేన మవధీత్ సింహో జాంబవతా హతః**
**సుకుమారక మా రోదీస్తవ హ్యేష శమంతకః**



# శ్రీ వినాయక నీరాజనం



నగజాకుమార! ఓ గజరాజముఖ! నీకు నిగనిగల కర్పూర నీరాజనం
నీరాజనం దివ్య నీరాజనం ॥ నీరాజనం నిత్య నీరాజనం ॥2॥

నీ పాదముల వ్రాలు దేవకోటి కిరీట దివ్యమణి కాంతులే నీరాజనం
ఓ మహాకాయ! నీ ముందు మిణుగురులైన తారకాగ్రహతతులే నీరాజనం।
నీరాజనం దివ్య నీరాజనం ॥ నీరాజనం నిత్య నీరాజనం

బాలసూర్యుని రీతి భాసించు నీ రూపు తిలకించు చూపులే నీరాజనం
నీ కృపను వెలుగు ఈ గీతికా జ్యోతులే నిలువెల్ల నిను జూపు నీరాజనం
నీరాజనం దివ్య నీరాజనం ॥ నీరాజనం నిత్య నీరాజనం

వల్లభాప్రాణేశ! కళ్యాణగుణమయా! వాణీప్రదా! నీకు నీరాజనం !
పాణితలముల పరశు పాశాదులను దాల్చు ప్రణతార్తి సంహార! నీరాజనం
నీరాజనం దివ్య నీరాజనం ॥ నీరాజనం నిత్య నీరాజనం

*రచన : శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ*